ప్లైన్స్‌బోరో లోని యూనివర్శిటీ మెడికల్ సెంటర్ అఫ్ ప్రిన్స్టన్

ప్లైన్స్‌బోరో, న్యూ జెర్సీ

<table>
<tr><td colspan="2">శీర్షిక: ఫైనాన్సియల్ అసిస్టెన్స్ పాలసీ ("FAP")</td><td colspan="2">కేర్/సర్వీస్ యొక్క అంశం: రోగి ఆర్థిక సర్వీసులు</td></tr>
<tr><td rowspan="2">సమర్పించినవారు: కరోల్ బర్క్ హెడ్, A/R మేనేజర్, పేషంట్ ఫైనాన్సియల్ సర్వీసెస్</td><td colspan="2" rowspan="3">పరిపాలనా ఆమోదం:<br>ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్</td><td>అమలు తేది: 1/1/2016</td></tr>
<tr><td>తరువాతి సమీక్షా తేది: 12/2016</td></tr>
<tr><td rowspan="3">డిస్ట్రిబ్యూషన్:<br>రెవెన్యూ సైకిల్ మాన్యువల్</td><td>కొట్టివేస్తుంది: వర్తించదు</td></tr>
<tr><td colspan="2" rowspan="2">కమిటీ ఆమోదం: వర్తించదు</td><td>11 పేజీలలో 1</td></tr>
</table>

I. <u>ఉద్దేశం</u>

ప్లైన్స్బోరో లోని యూనివర్శిటీ మెడికల్ సెంటర్ ఆఫ్ ప్రిన్స్టన్ ("UMCP") మరియు దాని ఆసుపత్రి సదుపాయాలు, అత్యవసర ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ రెగ్యులేషన్ 130266-11, ఇంటర్నేషనల్ రెవెన్యూ కోడ్ సెక్షన్ 501(r), N.J.A.C. 10: 52 మరియు న్యూజర్సీ బిల్ (S-1797/A-2609), పబ్లిక్ లా 2008, ఛాప్టర్ 60 లో పేర్కొనబడిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయని రూఢీ పరచుకోవడానికి.

II. <u>పాలసీ</u>

అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయ కార్యక్రమాలు, అర్హతా ఆవశ్యకాలు, రోగులకు ఛార్జి చేయబడే మొత్తాల లెక్కింపు, ఆర్థిక సహాయానికి అప్లై చేయడానికి పద్ధతి మరియు చెల్లింపు జరగని సందర్భంలో తీసుకునే చర్యలకు సంబంధించి UMCP పేషెంట్ నోటిఫికేషన్ క్రైటీరియాకు కట్టుబడి ఉంటుంది. అఫోర్డబుల్ కేర్ యాక్ట్ మరియు స్టేట్ ఛారిటీ కేర్ మార్గదర్శకాలు అన్నింటికీ UMCP కట్టుబడి ఉంటుంది. అన్ ఇన్స్యూర్డ్ రీఇంబర్స్ మెంట్ లిమిట్ లా (బిల్ S-1797/A-2609) కు సంబంధించిన న్యూ జెర్సీ చట్టానికి UMCP కట్టుబడి ఉంటుంది.

వ్యక్తుల ఆర్థిక సహాయ అర్హత లేక చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా, ఎలాంటి వివక్షత లేకుండా, అత్యవసర వైద్య పరిస్థితులకు UMCP సంరక్షణ అందిస్తుంది. ఫెడరల్ ఎమర్జెన్సీ మెడికల్ ట్రీట్ మెంట్ అండ్ యాక్టివ్ లేబర్ ట్రాన్స్ పోర్ట్ యాక్ట్ 1986 ("EMTALA") ని పాటించటం UMCP పాలసీ.

UMCP హాస్పిటల్ ఫెసిలిటీలో వైద్యపరంగా అవసరమైన మరియు/లేక అత్యవసర సర్వీసులను అందించే ఇండిపెండెంట్ కాంట్రాక్టర్లను ఈ పాలసీ కవర్ చేయదు. ఈ ఇండిపెండెంట్ కాంట్రాక్టర్ల ఒక జాబితా ("ప్రొవైడర్ లిస్టింగ్") అనుబంధం A గా ఈ FAP కు జత చేయబడింది మరియు UMCPP వెబ్‌సైట్: [www.princetonhcs.org](http://www.princetonhcs.org) లో లభిస్తుంది.ఈ FAP క్రింద ఏ ప్రొవైడర్లు కవర్ అవుతారో మరియు ఎవరు కవర్ కారో ప్రొవైడర్ జాబితా పేర్కొంటుంది. ఈ ప్రొవైడర్ జాబితాను, అవసరమైతే, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం మరియు అప్‌డేట్ చేయటం జరుగుతుంది.

## III. <u>పద్ధతి మరియు అర్హతా ఆవశ్యకాలు</u>

FAP అర్హతను నిర్ధారించడానికి ముందు వారు ఇన్స్యూరెన్స్‌కు అర్హులవుతారా అనేది నిర్ణయించడానికి రోగులందరినీ UMCP ఫైనాన్సియల్ అసిస్టెన్స్ కౌన్సిలర్ స్క్రీనింగ్ చేస్తారు. అర్హులైన వ్యక్తులకు ఈ FAP క్రింద లభించే ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ప్రోగ్రాములు క్రింద ఇవ్వబడ్డాయి.

- మెడిక్ఎయిడ్ (**Medicaid**);
- న్యూ జర్సీ ఫ్యామిలీకేర్ (**New Jersey FamilyCare**);
- న్యూ జెర్సీ హాస్పిటల్ కేర్ పేమెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ("ఛారిటీ కేర్");
- న్యూ జెర్సీ అన్ఇన్స్యూర్డ్ డిస్కౌంట్;
- క్యాటస్ట్రోఫిక్ ఇల్‌నెస్ ఇన్ చిల్డ్రన్స్ రిలీఫ్ ఫండ్:
- **NJ** విక్టిమ్స్ ఆఫ్ క్రైమ్ కాంపెంజేషన్ ఆఫీస్; మరియు
- అమౌంట్స్ జనరల్లీ బిల్లడ్ (**"AGB"**).

*అర్హతా ఆవశ్యకాలు:*

**మెడిక్ఎయిడ్ (Medicaid)**

మెడిక్ఎయిడ్ పిల్లలు, గర్భిణి స్త్రీలు, తల్లిదండ్రులు, పెద్దవయస్సువారు మరియు వికలాంగ వ్యక్తులతో సహా లక్షలాది అమెరికన్లకు మెడిక్ఎయిడ్ హెల్త్ కవరేజ్ అందిస్తుంది. సాధారణంగా ఈ ప్రయోజన ప్రోగ్రాముకు, రోగి తప్పనిసరిగా యునైటెడ్ స్టేట్స్ పౌరుడు, చట్టబద్ధంగా విదేశీయుడు లేక శాశ్వత నివాసి అయి ఉండాలి మరియు తక్కువ ఆదాయం కలిగి ఉండాలి. అదనంగా, రోగులు తప్పనిసరిగా న్యూ జెర్సీ స్టేట్ నివాసి కూడా అయి ఉండాలి. న్యూ జెర్సీ ఆరోగ్య శాఖ ద్వారా అనేక రకాల మెడిక్ఎయిడ్ అందుబాటులో ఉంది. ప్రతి రోగి పరిస్థితుల ఆధారంగా అర్హతను నిర్ధారించడంలో UMCP ఫైనాన్సియల్ కౌన్సిలర్లు సహాయం చేస్తారు.

**ఎన్‌జె ఫ్యామిలీకేర్**

ఎన్‌జె ఫ్యామిలీకేర్ అనేది న్యూ జెర్సీ యొక్క ప్రభుత్వ నిధులతో నడిచే ఇన్స్యూరెన్స్ ప్రోగ్రామ్, ఇందులో

CHIP, మెడికెయిడ్ మరియు మెడికెయిడ్ ఎక్స్‌పాన్సన్ పాపులేషన్స్ ఉన్నాయి. ఎన్‌జె ఫ్యామిలీకేర్, ఫెడరల్ మరియు స్టేట్ నిధులతో నడిచే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోగ్రామ్, ఇది అర్హులైన అన్ని వయస్సుల న్యూ జెర్సీ నివాసులకు తక్కువ ఖర్చుతో హెల్త్ ఇన్సూరెన్స్ లభించేలా తోడ్పడటానికి సృష్టించబడింది. ఎన్‌జె ఫ్యామిలీకేర్, ఎంప్లాయర్ ఇన్సూరెన్స్ లేని ప్రజల కోసం ఉద్దేశించబడింది.

ఎన్‌జె ఫ్యామిలీ కేర్ కోసం అర్హత కోరుకునే వారికి ఆర్థిక అర్హత మోడిఫైడ్ అడ్జస్టెట్ గ్రాస్ ఇన్‌కమ్ లేక MAGI పై ఆధారపడి ఉంటుంది. ఎన్‌జె ఫ్యామిలీకేర్ అర్హత మార్గదర్శకాలు న్యూజెర్సీ స్టేట్ ద్వారా నెలకొల్పబడ్డాయి మరియు www.NJFamilyCare.orgలో పొందవచ్చు. పన్నెండు నెలలలో ఒకసారి మాత్రమే ఒక రోగి ఎన్‌జె ఫ్యామిలీ కేర్‌కు అర్హులు అని భావించబడుతుంది.

**ఛారిటీ కేర్**

ఛారిటీ కేర్ అసిస్టెన్స్ అనేది ఉచిత లేక తగ్గించబడిన ఛార్జీతో అందించబడే సంరక్షణ, ఇది న్యూ జెర్సీ స్టేట్ మొత్తంలో అక్యూట్ కేర్ ఆసుపత్రులలో ఇన్‌పేషెంట్ మరియు ఔట్‌పేషంట్ సర్వీసులు పొందే రోగులకు లభిస్తుంది. ఛారిటీ కేర్ రాయితీలు, NJAC 10:52, సబ్‌ఛాప్టర్లు 11, 12, 13 లో నిర్ధారించిన నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి.

ఛారిటీ కేర్ క్రింది న్యూ జెర్సీ నివాసులకు లభిస్తాయి:

1. హెల్త్ కవరేజ్ లేనివారు లేక కవరేజ్ కేవలం బిల్లును పాక్షికంగా చెల్లించే కవరేజ్ ఉన్నవారు;
2. ఏదైనా ప్రైవేటు లేక ప్రభుత్వ ప్రాయోజిత కవరేజ్‌కి (మెడికెయిడ్ లాంటి) అర్హులు కానివారు: మరియు
3. క్రింద వివరించిన ఆదాయ మరియు ఆస్తుల ప్రమాణాలను సంతృప్తి పరిచేవారు.

స్టేట్ లేక ఫెడరల్ ప్రోగ్రాములకు అర్హులు కాని వారికి ఛారిటీ కేర్ లభిస్తుంది.

ఆదాయ ప్రమాణం – ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్ ((“FPG”) కంటే తక్కువ లేక 200% కు సమానంగా కుటుంబ స్థూల ఆదాయం ఉన్న రోగులు 100% ఛారిటీ కేర్ కవరేజ్‌కు అర్హులు. FPG లో 200% కంటే ఎక్కువ, అయితే 300% కంటే తక్కువ లేక సమానంగా కుటుంబ స్థూల ఆదాయం ఉన్న రోగులు ఛారిటీ కేర్ ప్రోగ్రామ్ క్రింద రాయితీతో కూడిన కేర్‌కు అర్హులు. క్రింది ఫీజు షెడ్యూల్ ప్రకారం ఉచిత లేక రాయితీ ఛార్జీలు నిర్ధారించబడతాయి:

| HHS పావర్టీ ఇన్‌కమ్ గైడ్‌లైన్స్‌లో శాతంగా ఆదాయం | రోగి చెల్లించే మెడిక్‌ఎయిడ్ రేటులో శాతం |
|---|---|
| 200% కంటే తక్కువ లేక సమానం | మెడిక్‌ఎయిడ్ రేటులో 0% |
| 200% కంటే ఎక్కువ, అయితే 225% కంటే తక్కువ లేక సమానం | మెడిక్‌ఎయిడ్ రేటులో 20% |
| 225% కంటే ఎక్కువ, అయితే 250% కంటే తక్కువ లేక సమానం | మెడిక్‌ఎయిడ్ రేటులో 40% |
| 250% కంటే ఎక్కువ, అయితే 275% కంటే తక్కువ లేక సమానం | మెడిక్‌ఎయిడ్ రేటులో 60% |
| 275% కంటే ఎక్కువ, అయితే 300% కంటే తక్కువ లేక సమానం | మెడిక్‌ఎయిడ్ రేటులో 80% |
| 300% కంటే ఎక్కువ | అన్‌ఇన్స్యూర్డ్ రాయితీ రేటు లభిస్తుంది |

త్రస్తుల ప్రమాణాలు – అర్హులు అవ్వడానికి సర్వీసు పొందే రోజు నాటికి ఒక రోగి వ్యక్తిగత ఆస్తులు $7,500 మరియు కుటుంబ ఆస్తులు $15,000 మించకూడదు.

నిర్దిష్ట నిబంధనలకు లోబడి (అత్యవసర వైద్య పరిస్థితులు లాంటివి) న్యూ జెర్సీ నివాసులు కాని వారికి ఛారిటీ కేర్ లభించవచ్చు.

ఛారిటీ కేర్ కేవలం అత్యవసర పరిస్థితి కోసం లేక ఇతర వైద్యపరంగా అవసరమైన హాస్పిటల్ కేర్ కోసం లభిస్తుంది. వైద్యుని ఫీజు, అనస్థీసియాలజీ ఫీజు మరియు రేడియాలజీ అన్వయించడం లాంటి కొన్ని సర్వీసులు ఆసుపత్రి ఛార్జీల నుండి విడిగా ఉంటాయి మరియు వీటికి తగ్గింపుకు అర్హత ఉండక పోవచ్చు. ఈ FAP యొక్క సెక్షను II లో పేర్కొనబడిన మరియు అనుబంధం A చేర్చబడిన ప్రొవైడర్ జాబితా దయచేసి చూడండి.

**న్యూ జెర్సీ అన్‌ఇన్స్యూర్డ్ డిస్కౌంట్**

న్యూ జెర్సీ అన్‌ఇన్స్యూర్డ్ డిస్కౌంట్ (NJ లా - బిల్ S-1797/A-2609) కుటుంబ ఆదాయం FPG లో 500% కంటే తక్కువ ఉన్న అన్‌ఇన్స్యూర్డ్ రోజులకు లభిస్తుంది. అయితే, ఆదాయం స్థాయి లేక నివాస స్థితితో సంబంధం లేకుండా అన్‌ఇన్స్యూర్డ్ రోగులందరికీ ఈ రాయితీని వర్తింపజేయడాన్ని UMCP ఎంచుకున్నది. అన్‌ఇన్స్యూర్డ్ వ్యక్తులందరికీ రాయితీతో కూడిన రేట్లను UMCP అందిస్తుంది. ఈ ప్రోగ్రాము క్రింద, అర్హులైన రోగులకు మెడికేర్ ఫీజు షెడ్యూల్‌లో 115% మించకుండా మొత్తం ఛార్జి చేయబడుతుంది. అన్‌ఇన్స్యూర్డ్ బిల్లింగ్ పరిమితులు NJ P.L.2008 c60 ప్రకారం ఉంటాయి.

**క్యాటస్ట్రోఫిక్ ఇల్‌నెస్ ఇన్ చిల్డ్రన్స్ రిలీఫ్ ఫండ్**

క్యాటస్ట్రోఫిక్ ఇల్‌నెస్ ఇన్ చిల్డ్రన్స్ రిలీఫ్ ఫండ్, క్యాటస్ట్రోఫిక్ ఇల్‌నెస్ ఉన్న పిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

అర్హులు అవ్వడానికి, ఆసుపత్రి ఖర్చులు స్థూల కుటుంబ ఆదాయంలో 10% ప్లస్, $100,000 మించిన ఏదైనా అదనపు ఆదాయంలో 15% తప్పక మించాలి, వైద్య ఖర్చులు వెచ్చించినప్పుడు బిడ్డ 21 సంవత్సరాలు లేక అంతకన్నా తక్కువ ఉండాలి మరియు అప్లికేషన్‌కు తక్షణం ముందు 3 నెలలు న్యూ జెర్సీలో తప్పక నివశించి ఉండాలి. అదనపు సమాచారాన్ని క్రింది వెబ్‌సైట్‌లో పొందవచ్చు:
www.state.nj.us/humanservices/cicrf/home.

**న్యూ జెర్సీ విక్టిమ్స్ ఆఫ్ క్రైమ్ కాంపెంజేషన్ ఆఫీస్**

నేరానికి గురైన బాధితులకు కొన్ని నేర చర్యల ఫలితంగా ఏర్పడిన కొన్ని వైద్య ఖర్చులతో సహా నష్టాలు మరియు ఖర్చులను భర్తీ చేయడానికి న్యూ జెర్సీ విక్టిమ్స్ ఆఫ్ క్రైమ్ కాంపెంజేషన్ ఆఫీస్‌ను న్యూ జెర్సీ స్టేట్ ఏర్పాటు చేసింది.

న్యూ జెర్సీ విక్టిమ్స్ ఆఫ్ క్రైమ్ కాంపెంజేషన్ ఆఫీస్‌కు అర్హులు అవ్వడానికి, నేరం తప్పక న్యూ జెర్సీలో జరిగి ఉండాలి లేదా నేరం స్టేట్ బయట నేరానికి గురియైన న్యూ జెర్సీ నివాసికి సంబంధించింది అయి ఉండాలి, బాధితుడు నేరాన్ని 9 నెలల లోపల పోలీసుకు తప్పక రిపోర్టు చేసి ఉండాలి మరియు ఆ నేరానికి సంబంధించిన విచారణ మరియు వ్యాజ్యానికి తప్పక సహకరించాలి. క్లయిమ్‌ను నేరం జరిగిన తేది నుండి 3 సంవత్సరాల లోపు తప్పక ఫైల్ చేయాలి మరియు రోగి ఆ నేరానికి గురైన ఒక నిరపరాధి అయి ఉండాలి. అదనపు సమాచారం www.nj.gov/oag/njvictims/index.html లో లభించగలదు.

**అమౌంట్ జనరల్లీ బిల్లడ్ (“AGB”)**

ఇంటర్నల్ రెవిన్యూ కోడ్ §501(r)(5) ప్రకారం, అత్యవసర పరిస్థితి లేక ఇతర వైద్యపరమైన ఆవశ్యక సంరక్షణ సందర్భంలో, FAP-అర్హులైన రోగులకు, అలాంటి కేర్‌కు ఇన్స్యూరెన్స్ కవరింగ్ ఉన్న ఒక వ్యక్తికి ఛార్జి చేసే దాని కంటే ఎక్కువ ఛార్జి చేయబడదు.

ఈ FAP క్రింద సహాయం పొందడానికి అర్హులైన రోగులు అందరూ ఈ రాయితీకి అర్హులు కావచ్చు. ఇందులో, వారి కుటుంబ స్థూల ఆదాయం FPG లో 200% కంటే ఎక్కువ, కానీ 300% కంటే తక్కువ లేక సమానంగా ఉంటే అన్‌ఇన్స్యూర్డ్ రోగులు మరియు అండర్‌ఇన్స్యూర్డ్ రోగులు ఉంటారు.

## IV. రోగులకు ఛార్జి చేసే మొత్తాల లెక్కింపు

తన AGB శాతాన్ని లెక్కించడానికి లుక్-బ్యాక్ మెథడ్ ను UMCP అవలంబిస్తుంది. 12 నెలల వ్యవధిలో మెడికేర్-ఫ్రీ-ఫార్-సర్వీస్+ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా అనుమతించబడిన అన్ని క్లయిమ్‌లను ఈ క్లయిమ్‌లకు సంబంధించిన స్థూల ఛార్జీలతో భాగించడంపై ఆధారపడి, ఈ AGB శాతం ఏడాదికి ఒకసారి లెక్కించబడుతుంది.

AGB శాతం మరియు ఆ శాతం ఎలా లెక్కించబడింది అనే దానికి సంబంధించిన అదనపు సమాచారం అభ్యర్థించినప్పుడు లభిస్తుంది.

FAP-అర్హులుగా నిర్ధారించబడిన ఏ వ్యక్తికైనా, ఇంటర్నల్ రెవిన్యూ కోడ్ §501(r)(5) ప్రకారం అత్యవసర స్థితికి లేక ఇతర వైద్యపరంగా ఆవశ్యకమైన హెల్త్‌కేర్ సర్వీసుల కోసం AGB కంటే ఎక్కువ ఛార్జి చేయబడదు. AGB నిర్ధారించడానికి వర్తించే AGB % ను స్థూల ఛార్జికి వర్తింపజేయటం జరుగుతుంది.

ఎవరైనా FAP—అర్హులైన వ్యక్తికి ఎల్లప్పుడు AGB లేక ఈ FAP క్రింద అందుబాటులో ఉన్న ఏదైనా రాయితో కూడిన రేటు కంటే తక్కువ ఛార్జి చేయబడుతుంది.

## V. ఆర్థిక సహాయం కోసం అప్లై చేసే పద్ధతి

ఆర్థిక సహాయానికి అర్హులైన రోగులకు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయం ప్రోగ్రాములను రోగికి నోటిఫై చేయవలసిన ఆవశ్యకాలకు UMCP కట్టుబడి ఉంటుంది.

ఆదాయ స్థాయిలు లేక నివాస స్థితితో సంబంధం లేకుండా అన్‌ఇన్స్యూర్డ్ వ్యక్తులందరూ న్యూ జెర్సీ అన్‌ఇన్స్యూర్డ్ డిస్కౌంట్‌కు అర్హులు.

రెవిన్యూ సైకిల్‌లో ఏ సమయంలోనైనా ఛారిటీ కేర్ కోసం అభ్యర్థించటం మరియు ఆర్థిక అవసరం నిర్ధారణ జరుగవచ్చు. అర్హత సర్వీసు తేది నుండి ఉంటుంది మరియు అర్హత నిడివి అందుకున్న ఛారిటీ రకం మీద ఆధారపడి ఉంటుంది. ఛారిటీ కేర్ ప్రమాణాలను సంతృప్తిపరచే రోగులు సంపూర్ణ అప్లికేషన్ తప్పక సమర్పించాలి. సంపూర్ణ అప్లికేషన్‌తో పాటు UMCP ఆవశ్యకాల లిస్టులో పేర్కొనబడిన అవసరమైన డాక్యుమెంటేషన్ తప్పక ఉండాలి, ఈ లిస్టు ఒక విడి డాక్యుమెంట్, ఇది అభ్యర్థించినప్పుడు లభిస్తుంది మరియు UMCP వెబ్‌సైట్‌లో చేర్చబడింది: www.princetonhcs.org.

అవసరమైన డాక్యుమెంటేషన్‌ను సంపూర్ణ న్యూ జెర్సీ హాస్పిటల్ కేర్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ అప్లికేషన్ ఫార్ పార్టిసిపేషన్ ("అప్లికేషన్") తో పాటు తప్పక సమర్పించాలి.

ఛారిటీ కేర్ లేక తగ్గించబడిన ఛార్జీతో ఛారిటీ కేర్ కోసం నిర్ధారించబడటానికి ఒక దరఖాస్తుదారు లేక బాధ్యతగల పార్టీ సర్వీసు తేది నుండి ఒక సంవత్సరం (365 దినాలు) వరకు లేక మొదటి పోస్ట్-డిస్చార్జ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్ తేది నుండి 240 రోగుల వరకు; ఇందులో ఏది ఎక్కువ సమయం అయితే దాని వరకు, సంపూర్ణ అప్లికేషన్ సమర్పించవచ్చు.

ఆర్థిక సహాయం నిర్ధారణ వీలైనంత త్వరగా చేయబడుతుంది; సంపూర్ణ అప్లికేషన్ అందుకున్న 10 పని దినాల లోపు దరఖాస్తుదారుకు లిఖితపూర్వకంగా తెలియజేయబడుతుంది. FAP-అర్హత నిర్ధారణ చేయడానికి చాలినంత డాక్యుమెంటేషన్ అప్లికేషన్‌తో పాటు లేకుంటే, ఆ అప్లికేషన్ అసంపూర్ణంగా భావించబడుతుంది. ఒకవేళ ఒక అసంపూర్ణ అప్లికేషన్ అందుకుంటే, దరఖాస్తుదారుకు 10 పని దినాల లోపు లిఖితపూర్వకంగా తెలియజేయబడుతుంది. FAP-అర్హత నిర్ధారణ చేయడానికి అవసరమైన అదనపు సమాచారం మరియు/లేక డాక్యుమెంటేషన్ గురించి ఈ లిఖితపూర్వక నోటిఫికేషన్ వివరిస్తుంది, దానితో పాటు FAP సెక్షన్ VI లో చర్చించబడిన UMCP ప్లైన్ లాంగ్వేజ్ సమ్మరీ ("PLS") కాపీ కూడా జతచేయబడుతుంది. అదనపు అవసరమైన డాక్యుమెంటేషన్ సమర్పించడానికి రోగులకు హేతుబద్ధమైన; 30 రోజుల సమయం, ఇవ్వబడుతుంది. అంతేకాకుండా, FAP–అర్హత నిర్ధారణ చేయబడేవరకు ఈ సమయంలో చెల్లింపు పొందటానికి, ఈ FAP యొక్క సెక్షన్ VII లో నిర్వచించబడిన, ఏవైనా ఎక్స్‌ట్రాఆర్డినరీ కలెక్షన్ యాక్షన్స్ ("ECAs") ను UMCP లేక దాని తరపున పనిచేసే ఏవైనా ఇతర మూడవ పక్షాలు సస్పెండ్ చేస్తాయి. తిరస్కరించబడిన ఛారిటీ కేర్ దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తిరస్కరణకు కారణాలు తెలియజేయబడతాయి మరియు FAP క్రింద అందుబాటులో ఉన్న ఇతర డిస్కౌంట్లను గురించి తెలియజేయడం జరుగుతుంది.

అప్లికేషన్ మరియు డిపార్ట్‌మెంట్ సంప్రదింపు సమాచారం వెబ్‌సైట్ (http://www.princetonhcs.org) లో అందుబాటులో ఉన్నాయి లేక మెయిల్ ద్వారా అభ్యర్థించటం, వ్యక్తిగతంగా సందర్శించటం లేక ఫైనాన్సియల్ కౌన్సిలర్‌తో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకోవడం ద్వారా పొందవచ్చు.

మెయిల్ ద్వారా అప్లికేషన్ అభ్యర్థించడానికి లేక ఒక ఫైనాన్సియల్ కౌన్సిలర్‌తో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకోవడానికి రోగి (609) 853-7852 కు కాల్ చేయవచ్చు.

క్రింది అడ్రసులో ఉన్న UMCPP పేషంట్ యాక్సెస్ సర్వీసెస్‌లో ఉచితంగా పేపర్ కాపీలు పొందవచ్చు:

University Medical Center of Princeton
One Plainsboro Road
Plainsboro, NJ 08536

సెంటర్స్ ఆఫ్ కేర్ ప్రాంగణం సమీపంలో పేషంట్ యాక్సెస్ సర్వీసెస్ ఉంది. పని గంటలు సోమవారం – శుక్రవారం ఉద. 7:30 నుండి సాయ. 4:00 వరకు.

సంపూర్ణ అప్లికేషన్లు (అవసరమైన డాక్యుమెంట్లతో సహా) క్రింది అడ్రసుకు మెయిల్ చేయాలి లేదా వ్యక్తిగతంగా చేర్చాలి:

University Medical Center of Princeton
Patient Access Services, Financial Counselor
One Plainsboro Road, Office # T1144
Plainsboro, NJ 08536

రోగి సంపూర్ణ అప్లికేషన్ సమర్పించినప్పుడు, UMCP:

1. ఆ వ్యక్తికి వ్యతిరేకంగా ఏవైనా ECA లను సస్పెండ్ చేస్తుంది (UMCP తరపున పనిచేస్తున్న ఏవైనా మూడవ పక్షాలు కూడా చేపట్టబడిన ఏవైనా ECA లను సస్పెండ్ చేస్తాయి)
2. సమయోచిత విధానంలో FAP-అర్హత నిర్ధారణ చేస్తుంది మరియు డాక్యుమెంట్ చేస్తుంది; మరియు
3. నిర్ధారణ మరియు నిర్ధారణకు ఆధారం గురించి లిఖితపూర్వంగా బాధ్యులైన పార్టీ లేక వ్యక్తికి నోటిఫై చేస్తుంది.

ఒకవేళ రోగి –అర్హులు అని భావించబడితే, UMCP:

1. FAP-అర్హులైన వ్యక్తి చెల్లించవలసిన మొత్తం, ఆ మొత్తం ఎలా నిర్ధారించబడింది మరియు AGB కి సంబంధించిన సమాచారం ఎలా పొందాలో సూచిస్తూ బిల్లింగ్ స్టేట్‌మెంట్ అందిస్తుంది:
2. వ్యక్తి చేసిన ఏదైన అదనపు చెల్లింపులను వాపసు చేస్తుంది; మరియు
3. అప్పు వసూలు కోసం రోగి పేరున తీసుకున్న ఏవైనా ECA లను రివర్స్ చేయడానికి అందుబాటులో ఉన్న అన్ని హేతుబద్ధమైన చర్యలు తీసుకోవడానికి UMCP తరపున పనిచేస్తున్న మూడవ పక్షాలతో కలిసి పనిచేస్తుంది.

## VI. FAP, అప్లికేషన్ & PLS లను ప్రచారం చేయడానికి చర్యలు

UMCP ఈ FAP యొక్క ఒక PLS సృష్టించింది. PLS అనేది ఒక వ్యక్తికి హాస్పిటల్ ఫెసిలిటీ FAP క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని నోటిఫై చేసే లిఖిత స్టేట్‌మెంట్, ఇది స్పష్టమైన, సంక్షిప్తమైన, అర్థం చేసుకోవడానికి సులువుగా ఉండే భాషలో అదనపు సమాచారం అందిస్తుంది.

UMCP’ FAP, అప్లికేషన్ మరియు PLS లు ఇంగ్లీషులో మరియు ఇంగ్లీషులో పరిమిత ప్రావీణ్యం గల ("LEP"), 1,000 కంటే తక్కువ వ్యక్తులు లేక ప్రైమరీ సర్వీసు ఏరియాలో 5% గల జనాభాల ప్రాధమిక

భాషలో అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా, UMCP భాషాంతరం మరియు అనువాద సర్వీసులను అందిస్తుంది, దృష్టి, వాక్కు, వినికిడి లేక గ్రహింపు వైకల్యం గల రోగులకు వారి అవసరాలను సంతృప్తిపరచే విధానంలో సమాచారం అందిస్తుంది.

FAP, అప్లికేషన్ మరియు PLS లు అన్నీ UMCPP వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడ్డాయి: http://www.princetonhcs.orgమరియు అభ్యర్థించినప్పుడు ఉచితంగా లభిస్తాయి. ఆసుపత్రి అంతటా, అత్యవసర విభాగం మరియు అడ్మిషన్/రిజిస్ట్రేషన్ విభాగాలతో సహా, వివిధ ప్రదేశాలలో పేపర్ కాపీలు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఆర్థిక సహాయం లభ్యత గురించి మా రోగులకు తెలియజేయడానికి సైన్ బోర్డులు లేక డిస్‌ప్లేలు, అత్యవసర గదులు మరియు అడ్మిటింగ్/రిజిస్ట్రేషన్ విభాగాలలో పోస్ట్ చేయబడ్డాయి. ఈ సైన్ బోర్డులు ఇంగ్లీషు మరియు స్పానిష్‌లో పోస్ట్ చేయబడ్డాయి.

ఇన్‌టేక్ లేక డిస్‌ఛార్జ్ ప్రకియలో భాగంగా PLS కాపీలు ఇవ్వబడతాయి.

బిల్లింగ్ స్టేట్‌మెంట్లలో అన్ని ప్రోగ్రాముల లభ్యత కనిపిస్తుంది. ప్రతి బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లో గ్రహీతకు ఆర్థిక సహాయం లభ్యత గురించి తెలియజేసే స్పష్టమైన లిఖిత నోటీసు ఉంటుంది. స్టేట్‌మెంట్‌లో, ఒక వ్యక్తి FAP అప్లికేషన్ మరియు PLS పొందగలిగే వెబ్‌సైట్ కూడా ఉంటుంది. అంతేకాకుండా, ఆర్థిక సహాయం లభ్యత మరియు అప్లికేషన్ ప్రక్రియకు సంబంధించి రోగులకు ప్రశ్నలు ఉంటే కాల్ చేయడానికి టెలిఫోను నంబరు ఉంటుంది.

ఈ FAP క్రింద అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయం ప్రోగ్రాముల గురించి UMCP చే సర్వ్ చేయబడుతున్న కమ్యూనిటీకి అవగాహన కల్పించడాన్ని రూఢీ పరచుకునేందుకు, కమ్యూనిటీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ద్వారా UMCP సమాచారాన్ని ప్రచారం చేస్తుంది.

## VII. బిల్లింగ్ మరియు వసూలు

తగిన మరియు న్యాయ సంబంధ ఆపరేషన్లను సునిశ్చితం చేయడానికి పేషెంట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ("PFS") డిపార్టుమెంట్, ఫెడరల్, స్టేట్ మరియు PFS డీమ్డ్ క్రాంట్రాక్టుయల్ నిబంధనలు మరియు ప్రమాణాలకు కట్టుబడి ఉంటుంది. ఇందులో, ఇవన్నీ, అంతవరకే పరిమితం కాకుండా, క్రిందివి ఉంటాయి:

1. బిల్లింగ్ పద్ధతులు, ఇన్స్యూరెన్స్ మరియు ఇన్‌పేషెంట్ రెండూ;
2. వసూల్లు, రాని బాకీ మరియు మెడికేర్ రాని బాకీ రెండూ:
3. రాని బాకీ రికవరీ, "రెగ్యులర్" రాని బాకీ మరియు మెడికేర్ రాని బాకీ రెండూ; మరియు

4. ప్రొటెక్టెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ("PHI") యొక్క గోప్యత మరియు భద్రతను నిర్వహించడం.

అత్యవసర వైద్య పరిస్థితులకు చికిత్స పొందడానికి ముందే అత్యవసర విభాగం రోగులను చెల్లింపు చేయాలని డిమాండ్ చేయడం లేక అత్యవసర విభాగంలో లేక విచక్షణారహిత ఆధారంగా అత్యవసర సంరక్షణ అందించడంలో అడ్డంకి కాగల ఇతర ప్రదేశాలలో బాకీ వసూలు కార్యకలాపాలను అనుమతించడం లాంటి, వ్యక్తులు అత్యవసర వైద్య సంరక్షణ పొందటాన్ని నిరుత్సాహపరచే, ఎలాంటి చర్యలకు UMCP పాల్పడదు.

తన అత్యవసర విభాగం మరియు తన ప్రసూతి క్లినిక్‌లలో రోగుల కోసం సంభావ్య అర్హతా నిర్ధారణలను UMCP ఉపయోగిస్తుంది. ఒక రోగి FAP క్రింద లభించే అత్యంత ధారాళ సహాయం కంటే తక్కువ సహాయానికి అర్హులని సంభావ్యంగా నిర్ధారణ జరిగితే, UMCP రోగికి, లిఖితపూర్వకంగా, సంభావ్య ఆర్థిక సహాయం అర్హత నిర్ధారణకు గల ఆధారం గురించి మరియు వారు మరింత ధారాళ సహాయం కోసం ఎలా అప్లై చేయవచ్చో తెలియజేస్తుంది. ఈ సందర్భాలలో PLS యొక్క ఒక కాపీ కూడా అందిజేయబడుతుంది.

ఇంటర్నల్ రెవిన్యూ కోడ్ §501(r)(6) నిర్వచించినట్లు, "నోటిఫికేషన్ పీరియడ్" ముగియడానికి ముందు UMCP ఎలాంటి ECA లకు పాల్పడదు. నోటిఫికేషన్ పీరియడ్ 120-రోజుల వ్యవధిగా నిర్వచించబడింది, ఇది మొదటి పోస్ట్-డిస్‌ఛార్జ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్ తేదిన ప్రారంభం అవుతుంది, ఈ వ్యవధిలో రోగికి వ్యతిరేకంగా ఎలాంటి ECA లు ప్రారంభించకూడదు.

నోటిఫికేషన్ పీరియడ్ తరువాత, ఆర్థిక సహాయానికి రోగి అప్లై చేయకుంటే లేక అర్హులు కాకపోతే, UMCP లేక వారి తరపున పనిచేసే ఏవైనా మూడవ పక్షాలు, చెల్లించని బ్యాలెన్స్ కోసం రోగికి వ్యతిరేకంగా క్రింది ECA లను ప్రారంభించవచ్చు:

1. వ్యక్తి గురించి ప్రతికూల సమాచారాన్ని కన్స్యూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీలు లేక క్రెడిట్ బ్యూరోలకు రిపోర్ట్ చేయడం;
2. వ్యక్తి ఆస్తి పై దావా వేయడం;
3. వ్యక్తి స్థిర ఆస్తిని ఆపివేయడం;
4. వ్యక్తికి వ్యతిరేకంగా సివిల్ చర్య ప్రారంభించడం; మరియు
5. వ్యక్తిని బాడీ అటాచ్‌మెంట్ రిట్ కు గురిచేయడం.

నోటిఫికేషన్ వ్యవధి తరువాత, అపరాధి అయిన రోగి అకౌంట్స్ పై ECA లు ప్రారంభించడానికి UMCP మూడవ పక్షాలకు అధికారం ఇవ్వవచ్చు. ఈ FAP క్రింద ఒక వ్యక్తి ఆర్థిక సహాయానికి అర్హులా అని నిర్ధారించడానికి హేతుబద్ధమైన ప్రయత్నాలు చేసినట్లు UMCP రూఢీ చేసుకుంటుంది. ECA ప్రారంభించడానికి కనీసం 30 రోజుల ముందు UMCP క్రింది చర్యలు తీసుకుంటుంది:

1. రోగికి లిఖిత నోటీసు ఇవ్వబడింది, అది:

    a. అర్హులైన రోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని సూచిస్తుంది;
    b. సంరక్షణ కోసం చెల్లింపు పొందడానికి UMCP ప్రారంభించాలని ఉద్దేశించిన ECA లను గుర్తిస్తుంది; మరియు
    c. ఒక గడువును పేర్కొంటుంది, దాని తరువాత ECA ప్రారంభించబడవచ్చు.

2. రోగి ఈ లిఖిత నోటిఫికేషన్‌తో పాటు PLS యొక్క కాపీ అందుకున్నారు; మరియు

3. FAP గురించి మరియు ఆర్థిక సహాయం అప్లికేషన్ ప్రక్రియతో వ్యక్తి ఎలా సహాయం పొందగలరు అనేదాన్ని గురించి వ్యక్తికి మౌఖికంగా నోటిఫై చేయడానికి హేతుబద్ధమైన ప్రయత్నాలు చేయబడ్డాయి.